# కరువును పారదోలిన ఘనత సీఎం కేసీఆర్‌దే

**బీఆర్ఎస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి.. సంక్షేమం**
**కాంగ్రెస్‌కు ఓటేస్తే కారుచీకట్లే**
**వలిగొండ మండలంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రచారం**



మొగిలిపాకలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 23 : సబ్బండ వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని జంగారెడ్డి పల్లి, అప్పారెడ్డిపల్లి. ఎం.తుర్కపల్లి, మొగిలిపాక, వెల్వర్తి, కేర్చిపల్లి, పులిగిల్ల, సుంకిశాల, మల్లేపల్లి, గోలిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో రైతులంతా కరెంట్ కోసం గోసపడ్డారని, కరెంట్ ఎప్పుడొస్తుందో తెలువక బుగ్గల వైపు చూస్తుండేవారని, నాటేసిన పొలం ఎక్కడ ఎండిపోతుందనే భయాందోళనలో ఉండేవారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి ఫలితంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అందుతుందన్నారు. కారుచీకట్ల నుంచి వెలుగుజిలుగుల తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఒక్కప్పుడు తెలంగాణ అంటేనే నెర్రలుపారిన నేలలు దర్శనమిచ్చేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడంతో పచ్చని మాగానంగా మారిందన్నారు. కరువును తరిమిన బీఆర్ఎస్ పార్టీ కావాలో, కల్లబొల్లి మాటలు చెప్పి కరెంట్ కోతలు పెట్టిన కాంగ్రెస్ కావాలో ఆలోచించి ఓట్లు వేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా రెండుమార్లు గెలిపించినందుకు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, ముద్దసాని కిరణ్‌రెడ్డి, ముద్దసాని శశికళారెడ్డి, చెరుకు శివయ్య, మాద శంకర్‌గౌడ్, పసల అన్నామేరి, కల్యాకరి రాములు, నానమాల ఉప్పలయ్య, జక్క వెంకట్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.



ఎం.తుర్కపల్లిలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు


# అభ్యర్థుల ఖర్చు పకడ్బందీగా నమోదు చేయాలి

● **భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బాలకృష్ణన్**



సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణన్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 23 : అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బీఆర్ బాలకృష్ణన్ సూచించారు. గురువారం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లో ఇన్‌కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, వ్యయ పరిశీలన నోడల్ అధికారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అనుమానిత లావాదేవీలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్ రెండు రోజులు క్షేత్రస్థాయిలో టీముల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. సీ విజిల్ యాప్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. ఇప్పటి వరకు 3 కోట్ల 39 లక్షల 11 వేల 330 రూపాయలు, 5 కిలోల బంగారం, 7 కిలోల వెండి, లక్షా 38 వేల 902 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు, యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, ఎంసీసీ నోడల్ అధికారి సునంద, ఇన్‌కమ్ టాక్స్ నోడల్ అధికారి మానస్‌తెహరీ పాల్గొన్నారు.






ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి

## సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాయి

● **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి**

భువనగిరి అర్బన్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 17వ వార్డు, పాతగంజ్ మార్కెట్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించాడు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్ చెన్న స్వాతీమహేశ్, వార్డు అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

● **బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 23 : బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 35 వార్డులో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చొరవతో భువనగిరి అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాన రహదారి వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, మోడల్ రైతుబజార్, నిరాశ్రయుల వసతి గృహం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పట్టణంలో ఓపెన్ స్టేడియం ఏర్పాటు పనులు, 17 ఎకరాల్లో నూతన మార్కెట్ యార్డు నిర్మాణం, పార్కులు, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుతో పాటు పలు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అభివృద్ధి చేసేవాళ్లు కావాలి కానీ, మాటల కోతలు కోసే కాంగ్రెసోళ్లు అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. అనంతరం పట్టణంలోని 25, 27వ వార్డుల చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 150 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు దిడ్డికాడి భగత్, అవంచక క్రాంతి, కడారి ఉమాదేవివినోద్, పట్టణ అధ్యక్షుడు ఏవీకిరణ్‌కుమార్, ప్రధాన కార్యదరిశ రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పెంట నర్సింహ, బాషబోయిన రాజేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 23 : మండలంలోని జూలూరుకు చెందిన 20 మంది యువకులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ యాకరి రేణుకానర్సింగ్‌రావు, ఎంపీటీసీ బొచ్చు శంకరమ్మాకిష్టయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార జోరు

బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని గురువారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.



భువనగిరి అర్బన్ : 24వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



భూదాన్‌పోచంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



భువనగిరి సిటీ : భువనగిరిలోని 22వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు